# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8




వరంగల్ జిల్లాలో డిజిటల్

## ఏరియల్ సర్వే..

- హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో డీఏఎస్
- పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్): హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూసర్వే ప్రక్రియను కలెక్టర్ డా.సత్య శారద కాజీపేటలోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా 'నక్ష' పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తోందన్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేశారన్నారు. ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2-డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారని దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హైటెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి అక్షాంశాలు, రేఖాంశాలను నమోదు చేస్తారన్నారు. దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని అన్నారు. హక్కుదారులు ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ

మిగతా2లో

దండకారణ్యంలో మారణ హోమం

# ఆగేదెప్పుడు..?

- లక్ష్య సాధన దిశగా భద్రతా బలగాలు
- నేలమట్టమైన శత్రు దుర్భేదం
- గుట్టలు గుట్టలుగా శవాలు





మణుగూరు, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్) : నాలుగు దశాబ్దాల కాలం పాటు సుదీర్ఘ పోరాటం నిర్వహించిన మావోయిస్టు నక్సల్స్ ఉద్యమ పోరు గురి తప్పింది. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటానికి దిగిన నక్సల్స్ ఉద్యమం భూమి కోసం భుక్తి కోసం చేసే ప్రయత్నం రక్తపాతం గా మారిపోయింది. నక్సల్స్ ఉద్యమము దారి తప్పి కన్ను లొట్టబోయిన చందాగా మారింది. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నక్సల్స్ ఉద్యమానికి దిశ దశ నేర్పరిగా ఉన్న సిద్ధాంతం రక్తపాతం గా మారిపోయింది నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన నక్సల్స్ ఉద్యమము నేడు చివరి దశకు చేరుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. నిత్యం ఎన్కౌంటర్లు లొంగుబాట్లు తో నక్సల్స్ ఉద్యమం బలహీన పడింది. నిజమైన ఉద్యమకారులంతా నేలమట్టం అయిపోయారు. నక్సల్స్ ఉద్యమంలో యువతరం చేరికతో ఉద్యమ స్ఫూర్తి భావాలు ప్రజాస్వామ్యకి విరుద్ధంగా మారిపోయింది. తుపాకు తూటాలతో పేదల బతుకుల్లో శాంతిని నెలకొల్పుదామన్న ఆశయం నేడు

మిగతా2లో

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేవెళ్ల, ఫిబ్రవరి10(నినాదం న్యూస్): చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల పరిధిలోని పర్వేద జడ్.పి.హెచ్.ఎస్ లో సోమవారం 2007-08 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఉపాధ్యాయులు అనిల్ కుమార్, గోపాల్, మోహన్ రావు లు మాట్లాడుతూ... జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

లగచర్ల భూములను

## పరిశీలించిన కేటీఆర్

- తుంకిమెట్లలో బీఆర్ఎస్ జెండావిష్కరణ
- మోనాచారీ కుటుంబసభ్యులకు పరామర్శ
- లగచర్ల భూముల పరిశీలన
- రోటిబండ తాండలో జన్మించిన శిశువుకు భూమిగా నామకరణం చేసిన కేటీఆర్

2లో





## వరంగల్ జిల్లాలో డిజిటల్ ఏరియల్ సర్వే..

**(మొదటిపేజీ తరువాయి..)**
ఈ సర్వే కొనసాగుతుందని అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని, రేపటిలోగా సర్వే పూర్తి చేస్తారని వారం తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను అందజేస్తారన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రథమ కర్తవ్యం

● ఎమ్మెల్యే కె.పి.వివేకానంద







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వివేకానంద్ పెట్‌బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, ఎమ్మెల్యే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రథమ కర్తవ్యం అని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని సమగ్రంగా పరిశీలించి, తగిన వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు ఇస్తున్నాం అని వివరించారు.పలు సమస్యలు, ముఖ్యంగా నీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజ్ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఆయా శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, ప్రజలకు తగిన సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం నాయకులు-సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో మారణ హోమం ఆగేదెప్పుడు.?

**(మొదటిపేజీ తరువాయి..)**
నీరుగారిపోయింది. నిత్యం దండకారణ్యంలో జరుగుతున్న నక్సల్స్, పోలీసుల మధ్య జరుగుతున్న మారణ హోమం లో వందలాదిమంది మావోయిస్టు నక్సల్స్ హతమైపోతున్నారు. దండకారణ్యం ఎక్కడ చూసినా ఏ ప్రాంతం చూసినా నెత్తురు ఏరైపారుతుంది. ఈ మారన హోమం ఆగేది ఎప్పుడు అనే విషయంపై దండకారణంలో నివసించే గిరిజనుల మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. తెల్లవారి చూసేసరికి దండకార్యంలో ఏ దిక్కున చూసిన ఏముంది గర్వ కారణం గుట్టలు గుట్టలుగా సేవలు పడి ఉన్న నక్సల్స్, ఏరులై పారుతున్న రక్తపు మరకలు ,అడవి తల్లి ఎదపై ఎర్రని ముద్రలు నింపుతూ ఇరు వర్గాల మధ్య మారణ హోమం జరుగుతుంది. ఇరు వర్గాల మధ్య పోరు దండకారణ్యంలో రోజు రోజుకి పరిస్థితులు అగ్నికి ఆయు వు పోసిన విధంగా మారిపోతున్నాయి. ఈ ఒక్క ఏడాదిలోనే దండకారణ్యంలో 40 రోజుల్లో 81 మంది మావోయిస్టులు చనిపోవడం అడవి తల్లి ఎదపై చెరగని ముద్ర వేసింది. గత ఏడాది ఈ ఏడాదితో పోల్చుకుంటే దండకారణ్యం బస్టర్ జిల్లాల్లో సుమారు 25 మంది నక్సల్స్ నేలమట్టం అవటం భద్రత బలగాలకు మరింత ఆద్యం పోస్తుంది. దండకారణంలో ఎక్కడ చూసినా పోలీస్ క్యాంపులు తుపాకుల మో తలు పోలీసుల బూట్లు శబ్దాలతో దండకారణ్యం మారుమోగిపోతుంది. మరో పక్క నుంచి నక్సల్స్ తుపాకుల తూటాలు ఇన్ ఫార్మర్ హత్య తదితర కారణాలతో దండకారణ్యం లో మారణ హోమం నిత్యం రగిలిపోతుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం మారణ హోమంలో బలైపోతుంది మావోయిస్టు అగ్ర నేతలు నుంచి క్రింది స్థాయి గల సభ్యుల వరకు ఆదివాసి గిరిజనులే ఉండటం ఆశ్చర్యాన్ని వేస్తుంది. నక్సల్స్ కి తీవ్రవాదానికి ఆద్యం పోసింది అగ్ర వర్ణాలకి చెందిన నాయకులే ముందుండి నడిపించారు. చివరి దశకు వచ్చిన ఉద్యమంలో మిగిలింది బలైపోతుంది ఆదివాసి గిరిజనులే ఎక్కువగా ఉండటం ఆశ్చర్యమేస్తుంది. ఈ మారనహోమం ఆగేది ఎప్పుడు? దండకారణ్యంలో నక్సల్స్ పోలీసుల మధ్య జరుగుతున్న యుద్ధ తంత్రం ముగింపు ఎప్పుడు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. యుద్ధ తంత్రంలో ఇరు వర్గాలకు చెందిన వారు అసువులు బాయటం మారణ హోమానికి ఆద్యం పోసినట్టు అవుతుంది. మావోయిస్టు ఉద్యమాన్ని 2026 నాటికి ముగింపు పలుకుతామని పాలకులు హెచ్చరికలు చేస్తున్నారు. మావోయిస్టు నక్సల్స్ మటుకు పోరుబాటకు అంతం అనేది ఉండదని హెచ్చరికలు చేయడం ఇరువర్గాలను ఉత్తే జ పరిచినట్టు అవుతుంది. నక్సల్స్ సమస్యలపై పాలక పక్షాలు సరైన పరిష్కారం చూపకపోవడం వలన దండకారణ్యంలో గత కొంతకాలం నుంచి మారణ హోమం రక్తపు మరకలు గుట్టలు గుట్టలుగా శవాలు మారడం మానవ మనుగడకు సవాల్గా మిగిలింది. ఈ మారణ హోమం ఆగేది ఎప్పుడు అనే విషయంపై పాలకుపక్షాలు శాంతి చర్చలు నిర్వహించి యుద్ధ తంత్రాన్ని నిరోధించాలని యావత్ ప్రజలు కోరుకుంటున్నారు.

# లగచర్ల భూములను పరిశీలించిన కేటీఆర్





- తుంకిమెట్లలో బిఆర్ఎస్ జెండావిష్కరణ
- మోనాచారీ కుటుంబ సభ్యులకు పరామర్శ
- లగచర్ల భూముల పరిశీలన
- రోటిబండ తాండలో జన్మించిన శిశువుకు భూమిగా నామకరణం చేసిన కేటీఆర్

**కొడంగల్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతునిరసన దీక్షకు బయలుదేరిన బిఆర్ ఎస్ నేత కెటిఆర్ బొంరాస్ పేట్ మండలం లోని తుంకిమెట్ల కు చేరుకోగానే బిఆర్ ఎస్ శ్రేణులు భారీఎత్తున స్వాగతం పలికారు. కేటీఆర్ రాకతో ముందుగానే చుట్టుపక్కల గ్రామాలనుంచి అధిక సంఖ్యలో బిఆర్ ఎస్ శ్రేణులు తుంకిమెట్ల చేరుకున్నారు. ఒక్కసారిగా కెటిఆర్ కాన్వాయ్ రాగానే బిఆర్ ఎస్ జిందాబాద్,జై కెటిఆర్,సిఎం సిఎం అంటూ నినాదాలు చేశారు.కెటిఆర్ కాన్వాస్ దిగగానే అభిమానులు ఎగబడుతూ సెల్ఫీ దిగారు. గ్రామంలో ఉన్న సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి, గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం తుంకిమెట్ల గ్రామంలో మూడు రోజుల క్రితం చనిపోయిన బిఆర్ ఎస్ పార్టీ యువకుడు, ఉద్యమనాయకుడు మోనాచారీ ఇంటికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**లగచర్ల భూములను పరిశీలించిన కేటీఆర్**
తుంకిమెట్ల నుండి కోస్గి వెళ్తున్న కెటిఆర్,దారిలో ఉన్న లగచర్ల రోటోబండా తాండ హకీంపేట్ భూముల ను పరిశీలించారు.ఇటీవల జరిగిన ఘటనలో భాగంగా తొండలు కూడా గుడ్లుపెట్టడానికి పనికిరాని భూములు సేకరిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, ఇంతచక్కటి పొలాల్లో ఏడాదికి రెండుమూడు పంటలు పండిస్తున్నారనీ,పచ్చటి పంటలు పండిస్తున్న భూములను తొండలు గుడ్లుపెట్టడానికి పనికిరాని భూములుగా హేళనచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇక్కడి భూముల విలువలు తెలియవని ఎద్దేవా చేశారు.

**పసిపాపకు నామకరణం..**
లగచర్ల భూపోరాటంలో గర్భిణీ గా ఉన్న జ్యోతి తనకు పుట్టిన బిడ్డకు పేరుపెట్టమని కెటిఆర్ ను అడగగా భూపోరాటంలో పుట్టింది మీపాప కాబట్టి ఈపాపకు భూమి అని పేరు పెడుతున్నట్లు ఇకనుంచి ఈపాపను భూమి నాయక్ గా పిలవాలని చెప్పారు. లగచర్ల రోటోబండా తాండ, పులిచర్ల తండ, హకీంపేట్ రైతులతో మాట్లాడుతూ మీ అనుమతి లేదనిదే మీ భూములు తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేదని, రైతులకు జరుగుతున్న అన్యాయాలపై ఎప్పటికప్పుడు పోరాటానికి సిద్దంగా ఉంటామని, భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో కెటిఆర్ వెంబడి మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి, మాజీమంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన గరిడేపల్లి బీఆర్ఎస్ శ్రేణులు

**గరిడేపల్లి, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో గరిడేపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రైతులు సోమవారం మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ నాయకులు రైతులతో ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పనితీరును,రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు, రైతులకు కెసిఆర్ స్వయంగా భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్,కార్యకర్త చెవుల వీరబాబు,వెలిదండ గ్రామ శాఖ అధ్యక్షులు పెండెం వీరాస్వామి ప్రధాన కార్యదర్శి దేవర బాలకృష్ణ ఉపాధ్యక్షులు



చనగాని రామ్ మోహన్ యూత్ నాయకులు అనిల్,గండు నరేష్,మండల ఎస్సీ సెల్ గుంటి వెంకటేశ్వర్లు, ధర్మయ్య,మహేష్,వెంకన్న, అంజి,శోభన్,జనయ్య,సతీష్, బాలరాజు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను చెల్లించకుంటే నిరవధిక సమ్మె



**నినాదం ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో:** కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న శానిటేషన్ ,పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న ఏడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.సోమవారం రోజున కలెక్టరేట్ ఏఓ మధుకర్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ఆసుపత్రి ఆసిఫాబాద్,కాగజ్నగర్, సిర్పూర్ టి,బెజ్జూరు,తిర్యాని,వాంకిడి,జైనూర్ లలో పని చేస్తున్న కార్మికుల జీతాలపై ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి మాదిరిగా జీతాలు చెల్లిస్తున్నదని ఆరోపించారు .గత ఏడు నెలల క్రితం ఒకసారి సమ్మె నోటీసు ఇస్తే కొన్ని జీతాలు ఇచ్చిన ప్రభుత్వం మళ్ళీ గత ఏడు నెలలుగా కార్మికుల బిల్లులు చెల్లించకుండా జీతాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. జనవరి 27న ఆందోళనకై టీవీవిపి కమిషనర్ కు నోటీసు ఇచ్చి ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికి ప్రభుత్వం, అధికారులు చలించటం లేదని ఇలాగే నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే, రాబోవు రోజుల్లో పనులను పూర్తిగా నిలిపివేసి నిరవధిక సమ్మెకు సైతం వెళ్లనున్నట్లు హెచ్చరించారు.ప్రతినెల 7వ తేదీ లోపు సక్రమంగా జీతాలు అందే విధంగా చూడాల్సిన టువంటి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్, కార్మికులు రజిత, పుష్ప,పద్మ, సాయి, నరేష్,తిరుమల, మీనాక్షి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వ గుణాన్ని చాటుకుంటున్న కిసాన్ పరివార్ సేవా సంస్థ




**దోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలకు మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని బొట్ల మీద తండా,శ్రీ రాజ్య తండా, వావిలాల పరిధిలోని గ్రామస్తులు వీరన్న కు కిసాన్ పరివార్ సంస్థ యువ అధినేత నానావత్ భూపాల్ నాయక్,సీఈఓ డాక్టర్ వివేక్ ఆదేశానుసారం సేవాలాల్ జయంతి వేడుకలకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త,ప్రకృతి ప్రేమికుడని, బంజారాల సాంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు,జాతి ఉధారకుడు,భారతదేశంలో సుమారు 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన లంబాడీలు,బంజారా లు,సుగాలీలు,గోర్ బాయ్ అని పిలవబడుతున్న గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా ఏటా సేవాలాల్ జయంతిని జరుపుకుంటారన్నారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు.. కిసాన్ పరివార్ సేవా సంస్థ అధినేత నానవత్ భూపాల్ నాయక్,సీఈఓ డాక్టర్ వివేక్ సహాయం కావాలని కోరిన ప్రజలకు లేదు అనే సమాధానం చెప్పకుండా ఎంతటి సహాయమైనా చెయ్యడానికి వెనుకాడకుండా మహబూబాద్ జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండడం నిజంగా జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.అనాధ ఆశ్రమాలకు,ప్రభుత్వ విద్యా సంస్థలకు,నిరుపేద ప్రజలకు,పేద కుటుంబంలో వికసిస్తున్న నిరుపేద విద్యార్థులకు తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందజేస్తూ ప్రజల కష్ట సుఖాల్లో తోడుగా నిలుస్తున్నారన్నారు.ఈ పోటీ ప్రపంచంలో ఎందరో ధనవంతులు, ఐశ్వర్యవంతులు ఉన్నారని,సంపాదించే గుణం అందరికీ ఉన్న ప్రజల కోసం ఖర్చు చేసే మంచి గుణం,మనసు కొందరికే ఉంటుందని అందులో కిసాన్ పరివార్ యువ అధినేత భూపాల్ నాయక్, సిఈఓ డాక్టర్ వివేక్ ఉండడం మహబూబాద్ జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.పేద ప్రజలు కష్టంలో ఉన్నారంటే తక్షణమే స్పందించి అక్కున చేర్చుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి అన్నారు.సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల అన్నదానం కోసం బియ్యాన్ని పంపిణీ చేసిన కిసాన్ పరివార్ సేవా సంస్థకు ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమానాయక్, కిసాన్ పరివార్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు,కిసాన్ పరివార్ సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## కళాజాత బృందంతో
# వ్యాధులపై అవగాహన



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో :** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీతారాం ఆదేశానుసారం తిర్యాని మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొంపల్లి గిరిజన గ్రామాలైన దొడ్డి గూడ,అర్జుగూడ రాజాగూడ,దుబ్బగూడ గ్రామాల్లో కళాజాత బృందాల వారిచే పాటలు, నాటకాల ద్వారా అన్ని జాతీయ ప్రోగ్రాంలు మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు,మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, ఫైలేరియా,ఎన్ సి డి, సికిల్ సెల్,తలసేమియా,క్షయ, కుష్టు,ఎయిడ్స్, ఫైలేరియా, వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,కుటుంబ నియంత్రణ, కిశోర బాలికల పౌష్టిక ఆహారం, బాల్య వివాహాలను అరికట్టడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసుదేవ్ డెమో, రొంపల్లి పి. హెచ్.సి సిబ్బంది, కళాజాత బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాపై పార్టీలకతీతంగా
# ఉన్నతాధికారులకు ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సర్వేనెంబర్ 233/21, నిజాంపేట్ కాలనీ శివాలయం పక్కనే ప్రభుత్వ భూమి 1100 గజాల ప్రభుత్వ భూమి వున్నది. ఆదివారం సెలవు దినం కావడంతో ఇదే అదనుగా భావించి అక్రమార్కులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేపట్టారు. స్థానిక తహసిల్దార్ ప్రభుత్వ భూములు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న తనకేమి పట్టినట్లు వ్యవహరిస్తూ సరైన విధంగా స్పందించకపోవడంపై సోమవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కబ్జాదారుడు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పార్టీలకతీతంగా నిజాంపేట్ మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి, ఆకుల సతీష్, కాలనీ ప్రజలు, వివిధ పార్టీల సీనియర్ నాయకులతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలంటున్నారు.

## నాణ్యమైన సేవలను అందించాలి : కక్కిరేణి శ్రీనివాస్



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని 44 వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో నూతన లస్సి షాపు నిర్వాహకుడు రమేష్ తో కలిసి ప్రారంభించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన తాజా పానీయాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, నాగరాజు, దయాకర్, వెంకటేష్, ఏడుకొండలు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కోదాడ, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో మండవ ఉపేందర్ గౌడ్ నివాసంలో సోమవారం సూర్యాపేట గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.కోదాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు మండవ ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా , డివిజన్ నాయకుల సమక్షంలో నిర్వహించారు.కుల వృత్తుల్లో గౌడ వృత్తి చాలా ప్రమాదకరమైందని ప్రభుత్వం వారు ఆకస్మిక ప్రమాదాలకు వెంటనే ఎక్స్గ్రేషియా అందించాలని, ఆర్థికంగా వెనుకబడిన గౌడలను బిసి ఎ లో చేర్చాలని దీన్ని ఒక ఉద్యమంగా తీసుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న సొసైటీ అధ్యక్షుడు పులుసు సాయిబాబా గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలుగూరి కిరణ్ గౌడ్, కోదాడ డివిజన్ గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట డివిజన్ నాయకులు సురభి శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ టెస్ట్ విజేతలకు
# బహుమతుల ప్రదానోత్సవం

**కోదాడ, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ సూచనలతో జనవరి 30వ తారీఖున నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నేడు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం కోదాడ పబ్లిక్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, పలువురు ప్రజా ప్రతినిధులు, మీడియా రంగానికి చెందిన జిల్లా నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. గ్రాంట్ లో ప్రతిభ ఘనపరిచిన ముగ్గురు విద్యార్థులతో పాటు మరో 12 మందికి కన్సోలేషన్ బహుమతులను సైతం అందజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ప్రముఖులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):** మండలంలోని గుండ్లబావి గ్రామపంచాయతీ పరిధిలోని సైదాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షులు గంగాపురం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇన్చార్జిలుగా నియమితులైన బొబ్బిళ్ళ మురళి గౌడ్ దయాకర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్చార్జిలు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో గ్రామంలో పార్టీ గెలిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పలు పథకాలకు సంబంధించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఉచిత 200 యూనిట్ల కరెంటు, ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడే విధంగా ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామంలోని పలు సమస్యలను ఇప్పటికే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే గ్రామ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగ ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో గుండ్లబావి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పథకాలను తీసుకెళ్లాలి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):** మండలంలోని జై కేసారం, నేలపట్ల గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశానుసారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి యువజన కాంగ్రెస్ గ్రామ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ అర్హులు అందరికి ప్రభుత్వ పథకాలు అందే విదంగా యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలనీ, కాంగ్రెస్ పార్టీ కి యువజన కాంగ్రెస్ నాయకులే పట్టుకొమ్మలని మౌనిక రమేష్ గౌడ్ సమావేశంలో తెలియజేసారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బుర్ర శివ,పబ్బు శేఖర్, కార్యదర్శి గౌస్ ఖాన్,యువజన కాంగ్రెస్ మండలం అధ్యక్షులు రాచకొండ భార్గవ్, దొడ్డి శివ శంకర్, మాదగోని శేఖర్, పబ్బతి వెంకటేష్,ఢిల్లీ శేఖర్ రెడ్డి, పాలమాకుల నర్సింహా, మోట మహేందర్ అంతటి వెంకటేష్, గుండు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో నిలిచేందుకు యువత సిద్ధం




**కోదాడ /అనంతగిరి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల పై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా.. ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అనంతగిరి మండల కేంద్రం,మండలంలోని అన్ని గ్రామాల్లోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలనే కుతూహలంతో ఉన్నారు. మండలంలోని ఖానాపురం, వాయిల సింగారం, వెంకట్రాంపురం, అమీనాబాద్ గ్రామాలలో యువత స్థానిక ఎన్నికలలో నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నమని నినాదంతో తెలిపారు.ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు.నోటిఫికేషన్ వెలువడినంకా.. తాము నమ్ముకున్న పార్టీల నుండి ఆశించిన విధంగా తమకు గుర్తింపు లభిస్తుందా.. లేదా అన్నది ప్రశ్నర్థకంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, అందులో మాజీ ప్రజా ప్రతినిధులు కూడ అధికంగా ఉండటం.. యువకులకు సీనియర్ నేతల నుండి పోటీ ఉండడంతో.. వారి ఆశలకు ప్రతిభందకంగా మారే అవకాశాలు లేక %శ్రీ%పోలేదు. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..? అన్నది తేలాలంటే స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై.. పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడితే కానీ తెలియని పరిస్థితి నెలకుంది.ఇది ఇలా ఉండగా.. కొంత మంది యువకులు తమకు అవకాశం ఇవ్వని యెడల రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశాలు లేక పోలేదు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటే.. ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే పరిస్థితి నెలకుంటుంది. అద్భుతమే జరిగితే యువ రెబల్స్ కూడ గెలిచిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు.యువకులు పరిషత్ ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్.పీ.టీ.సీలకే కాకుండా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు యువత పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ సారి జరగబోయే.. పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ. ఆర్. ఎస్, బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువత కు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది.. అనేది ఆసక్తిగా మారింది.

# సందీప్ యూనివర్సిటీ సంస్కృతి యూనివర్సిటీల బ్రాంచ్ ప్రారంభోత్సవం

**-విద్యార్థులకు సులభ పద్ధతిలో అడ్మిషన్లు**

**-తల్లిదండ్రుల కోరిక మేరకే సూర్యాపేటలో బ్రాంచ్ ను నెలకొల్పాం**

**-సందీప్, సంస్కృతి యూనివర్సిటీల తెలంగాణ అడ్మిషన్ ఇంచార్జ్ రేణుకుంట్ల సాయికుమార్**



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఇంజనీరింగ్ పూర్తి చేయాలనే లక్ష్యంతో ఎదురుచూస్తున్న విద్యార్థుల కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో సందీప్ యూనివర్సిటీ, సంస్కృతి యూనివర్సిటీ బ్రాంచ్ ని ప్రారంభించామని యూనివర్సిటీల తెలంగాణ అడ్మిషన్ ఇంచార్జి రేణుకుంట్ల సాయికుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందిపడకుంట ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు. అందుబాటులోకి బ్రాంచ్ ను తీసుకువచ్చామని అన్నారు. తమ యూనివర్సిటీలలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ,బిటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఇన్ స్పెషలైజేషన్, క్లౌడ్ టెక్నాలజీ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ సైబర్ సెక్యూరిటీ అండ్ ఫోరోనిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, కోర్సులను విద్యార్థులు ఎంచుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు బ్రాంచ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఇన్చార్జీలు అండెం శివ సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి




**కోదాడ, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** విద్యార్థులు సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని షి టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సోమవారం పట్టణములోని త్రివేణి డిగ్రీ కళాశాలలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు సోషల్ మీడియా, సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి వాటిపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, తమ ఫోటోలను ఎట్టి పరిస్థితుల్లో పెట్టకూడదని అదేవిధంగా ఓటిపిలు అనవసరమైన లింకులను ఓపెన్ చేయకూడదని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. యువత గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. టి సేఫ్ యాప్ పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం కానిస్టేబుల్ యాకూబ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోకి గ్రామ గౌడ్ అన్నలు



**మల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**
కొత్త దాంరాజ్ పల్లి గౌడ సంఘం సభ్యులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు సోమవారం కొత్త దాంరాజ్ పల్లి గ్రామ ఎల్లమ్మ దేవాలయం వద్ద పార్టీలో చేరిన 25 మంది గౌడ సంఘం సభ్యులను కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సభ్యులు ఉత్కం హన్మంత్ గౌడ్ మాజీ సర్పంచ్, పులి తిరుపతి సంఘం అధ్యక్షులు, ఉత్కం రోడ్డుమీది హన్మంత్, పులి అంజయ్య, పులి పెద్ద సాయిలు, పులి పెద్ద నారాయణ, పులి భాషా గౌడ్, పులి రామానుజం, పులి చిన్న నారాయణ, మరిపెల్లి నర్సయ్య, మరిపల్లి లక్ష్మీనర్సయ్య, పులి మధు, పులి హరీష్, పంజాల రమణ, బోయిని హన్మంత్, ఉత్కం అజయ్, ఉత్కం వంశీ, జంగవేణి రాజేందర్, జంగవేణి భూమయ్య, గాజర్ల మురళి, ఉత్కం పెద్ద హన్మంత్, ఉత్కం అనిల్, ఎండి ఇస్మాయిల్, ఎండి షాదుల్లా, ఎండి జమాల్, అనుపట్ల నవీన్, అనుపట్ల గంగరాజం, పులి చిన్నసాయి గౌడ్, మరిపెల్లి మల్లయ్య, గాజర్ల లక్ష్మీనారాయ, గట్టయ్య, సుమన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎల్లల జలపతి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం రాధా సుధాకర్ రెడ్డి, నిగ రవి, అంతడుపుల నర్సయ్య, మాజీ సర్పంచ్ గజ్జి గంగా రెడ్డి, గడ్డం నవీన్, నేవూరి శ్రీధర్, కలిశెట్టి రమేష్, ఏలేటి లింగారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, ఏల్క కమలాకర్, కోటగిరి ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎన్డీఆర్ఎఫ్ చే విపత్తుల పైన అవగాహన కార్యక్రమం





**మల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** ఎన్డీఆర్ఎఫ్ పదవ బెటాలియన్ కమాండెంట్ వి.వి.యన్. ప్రసన్న కుమార్ నేతృత్వంలో జగిత్యాల జిల్లా సత్య ప్రసాద్ కలెక్టర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామ రైతు వేదిక వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పాఠశాలలో విపత్తులు సంభవించినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై టీం కమాండర్ ఇన్స్పెక్టర్ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ మద్దిలేటి వారి బృందం సభ్యులు ఒక అవగాహనా ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది. వరదలు, భూకంపాలు, సునామీలు, ఫైర్ యాక్సిడెంట్, గ్యాస్ లీకేజీ వంటి విపత్తుల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏదైనా గాయాలు తగిలినప్పుడు ఏ విధమైన ప్రాథమిక చికిత్స చేసుకోవాలి, కార్డియాక్ అరెస్ట్ జరిగినప్పుడు, ఆ వ్యక్తికి సీపీఆర్ పద్ధతి ద్వారా ఎలా ప్రాథమిక చికిత్స అందివ్వాలి అనే విషయాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎల్.వీర్ సింగ్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే. రాజు, సిహెచ్ ఓ రాంమోహన్, గిర్దావర్ బి.సురేష్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈ సారైనా జరిగేనా ?

**- పాలకులు లేక గ్రామాల్లో సమస్యల తాండవం - ఏజెన్సీ నాన్ ఏజెన్సీ సుడిగుండంలో మంగపేట**
**- 2011 నుండి జరగని సర్పంచ్ ఎన్నికలు - దుర్వినియోగం అవుతున్న జీపీ నిధులు**

**మంగపేట, ఫిబ్రవరి 10 ( నినాదం) :**
మంగపేట మండలంలో గ్రామ పంచాయతీలకు 2011 నుండి ఎన్నికలు జరగలేదు. పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో గ్రామాలలో సమస్యలు తాండవం చేస్తున్నాయి. గ్రామాభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడు లేకపోవడంతో మండలంలోని గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. మంగపేట మండలంలో గతంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన పంచాయతీలలో భాగంగా మంగపేట మండలంలో కొత్తగా మరో ఏడు గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. దీంతో మండలంలో మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య 25కి చేరింది. పాలకవర్గం లేక పోవడంతో ఆయా గ్రామాలలోని సమస్యలు పేరుకుపోయాయి. మండలంలోని గ్రామ పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో మండలంలో పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. పంచాయతీలకు సర్పంచులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి మమేకమై జీపీ నిధులను కొల్లగొడుతున్నారని, మండలంలోని పలు గ్రామాలలో గ్రామ పంచాయతీ నిధులు పక్కదారి పడుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

: ఏజెన్సీ నాన్ ఏజెన్సీ సుడిగుండంలో మంగపేట...

మంగపేట మండలం ఏజెన్సీయా ? నాన్ ఏజెన్సీయా ? అనే అంశంపై గిరిజనేతరులకి, ప్రభుత్వానికి మధ్య న్యాయస్థానంలో వివాదం నడుస్తుండడంతో గత మూడు దఫాలుగా మంగపేట మండలంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదు. అంతే కాకుండా 2014లో ఎంపీటీసీలకు జనరల్ విధానంలో ఎన్నికలు జరిగినా గిరిజన, గిరిజనేతర వివాదంతో ఎంపీటీసీలుగా గెలిచిన వారు ప్రమాణ స్వీకారం కూడా చేయలేదు. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మంగపేట గ్రామ పంచాయతీల సర్పంచులను వంద శాతం గిరిజనులకు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రొటేషన్ పద్దతిలో మంగపేట మండలంలో పంచాయతీలకు





ఎన్నికలు నిర్వహించాలని గిరిజనేతరులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. అంతే కాక మండలంలో గ్రామ పంచాయతీలను వంద శాతం గిరిజనులకు కేటాయించడాన్నినిలిపి వేయాలని మండలానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు న్యాయస్థానంను ఆశ్రయించారు. ఈ విషయం న్యాయ స్థానం పరిధిలో ఉండగానే మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలను వంద శాతం గిరిజనులకు కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆయా గ్రామాలలో సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు రిజర్వేషన్ల ప్రకారం వివిధ పార్టీల తరపున అభ్యర్థులు నామినేషన్ వేశారు. నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను, అభ్యర్థుల గుర్తులను సైతం అధికారులు ప్రకటించారు. బ్యాలట్ పేపర్లు, బ్యాలట్ బాక్సులతో పోలింగ్ అధికారులు, సిబ్బంది సైతం తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. తెల్లవారితే ఎన్నికలు జరుగుతాయనగా తుది దశలో మంగపేట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిలిపివేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో మంగపేట మండలంలో పంచాయతీ ఎన్నికలు నిలిపివేశారు. అనంతరం మండల పరిషత్, జిల్లా పరిషత్ కు సంబందించిన ఎన్నికలు కూడా నిలిచిపోయాయి. సుమారు 14 ఏండ్లుగా మండలంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో మండలంలో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది. కాగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోనైనా మంగపేట మండలంలో పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయా లేదా అనే చర్చ గత పది రోజుల నుండి మండలంలో జరుగుతుంది.

### జీపీ నిధులు దుర్వినియోగం

**- పోలెబోయిన ఆదినారాయణ**
**ఆదివాసి ప్రజా సంఘాల జేఏసి మండల అధ్యక్షుడు**



మంగపేట మండలంలో గ్రామ పంచాయతీలకు సుమారు పదిహేను సంవత్సరాల నుండి నుండి ఎన్నికలు జరగలేదు. ఇన్నేళ్ళుగా పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో మండలంలోని గ్రామాలలోని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. గిరిజన పల్లెల గురించి అయితే పట్టించుకునే నాధుడే లేడు. గిరిజన గ్రామాలలో త్రాగు నీరు డ్రైవేజీ, అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు పాలక వర్గం లేకపోవడంతో మండలంలో పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీలకు సర్పంచులు లేకపోవడంతో అధికారులు గ్రామ పంచాయతీ నిధులను కొల్లగొడుతున్నారు. నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో గతంలో మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా పని చేసిన చిలకమర్రి పుల్లయ్య, జంపులు ఆంజనేయులు, మున్వర్, చిలకయ్యలను జిల్లా పంచాయతీ అధికారులు సస్పెండ్ చేశారు. మంగపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన మాలోత్ హీరు నాయక్ ను టెర్మినేట్ కూడా చేశారు. తాజాగా మండలంలోని నర్సాయిగుడెం, మల్లూరు గ్రామ పంచాయతీలలో నిధులు దుర్వినియోగం అయ్యాయని పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ కు మెమో కూడా ఇచ్చిన సంగతి తెలిసిందే. నిధులు దుర్వినియోగం ఆరోపణలపై సస్పెండ్, టెర్మినేట్ చేసిన పంచాయతీ కార్యదర్శులను కొన్నాళ్ళకు మళ్ళీ విధుల్లోకి తీసుకోవడంతో పంచాయతీ కార్యదర్శులలో భయం లేకుండా పోయింది. దేన్తో నిధుల దుర్వినియోగం ప్రవాహానికి అడ్డులేకుండా పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మంగపేట మండలంలో స్థానిక సంస్థలలో వంద శాతం సర్పంచ్ స్థానాలను గిరిజనులకు రిజర్వేషన్ చేసి ఎన్నికలు నిర్వహించాలి.

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా అంజుగౌడ్







**మల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :**
తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా (టెంజ్) అధ్యక్షుడిగా దొమ్మాటి అంజాగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా ఎనుగందుల గోపిగౌడ్, కోశాధికారిగా పెంబి మహేష్ ను ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఆదివారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. వీరితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ఉద్యమకారునికి నివాళులు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఉమ్మడి కరీంనగర్ బీఎస్పీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, బహుజన, తెలంగాణ ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ కుటుంబాన్ని పలువురు నాయకులు సోమవారం పరామర్శించారు. గతేడాది ఆయన సతీమణి జ్యోతి అకాల మరణం చెందారు. బహుజన, తెలంగాణ ఉద్యమంలో ఆమె సైతం పాటలతో ప్రజలను పరిచింది. ఉద్యమకారుల ఇద్దరి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రభాకర్ జ్యోతక్క దంపతులు చేసిన ప్రజా చైతన్య ఉద్యమాలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారు చేసిన ఉద్యమాలు పుస్తక రూపంలో తీసుకువచ్చేందుకు తోటి ఉద్యమకారులు బాధ్యత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, నాయకులు కదాసు రాజేష్, జైపాల్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గిరిజన హోమ్ స్టే ప్రోత్సాహకానికి కేంద్రం చేపడుతున్న చర్యలేంటి

**– లోక్ సభ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం, ఫిబ్రవరి10( నినాదం న్యూస్):**



స్వదేశ్ దర్శన్ పథకం కింద గిరిజన గ్రామాల్లో హోమ్ స్టే పర్యాటక ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో సోమవారం ప్రశ్నించారు. హోమ్ స్టే లుగా మార్చేందుకు రూ. 5లక్షలు అందించేందుకు, పర్యాటకులను ఆకట్టుకునేలా ఏమైనా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారా..? అని ప్రశ్నలు సంధించారు. దీనికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ లో భాగంగా స్వదేశ్ దర్శన్ పథకం కింద గిరిజన హోమ్ స్టే లను చేపట్టిందని అన్నారు. మొత్తం 1000 హోం స్టేలు లక్ష్యంగా పెట్టుకున్నామని, కొత్త యూనిట్ కు రూ. 5లక్షలు, పునరుద్ధరణకు రూ. 3లక్షలు, గ్రామంలో మౌలిక వనరులకు రూ.25 లక్షల వరకు మద్దతిస్తున్నట్లు చెప్పారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు, గిరిజన సంఘాలకు జీవనోపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఈ మేరకు మార్గదర్శకాలు కూడా రూపొందించామన్నారు. హోమ్ స్టే యజమానులకు నైపుణ్య శిక్షణలను కూడా అందించనున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

### నూతన ప్రింటింగ్ ప్రెస్ షాప్ ప్రారంభోత్సవంలో, పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ ప్రారంభించిన భీమ్ భరత్



**చేవెళ్ల ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఖమన్ ముందర శ్రీ క్రిష్ణ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌ను షాబాద్ మండలం

రుద్రారం గ్రామానికి చెందిన జట్ట సుభాన్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు ప్రారంభో త్సవంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని అన్నారు. దీని వలన ఆర్థిక పరిస్థితి మెరుగు పడడమే కాకుండా మనోధైర్యం తో ముందడుగు వేసి మరోకరికి

ఉపాధి అవకాశాలు కల్పించగ లగడం జరుగు తుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో రుద్రారం మాజీ సర్పంచ్ గొల్ల గూడెం యది రెడ్డి, క్రిష్ణ రెడ్డి, కావలి సుధాకర్, ముద్దెం గూడెం పాండు, గారేల సురేందర్, అల్లవాడ సుదర్శన్, సుభాన్ కుటుంబ సభ్యులు మరియు బంధువులు ఉన్నారు.

### నూతన ఇసుక పాలసీతో గిరిజన

# సొసైటీలకు గండి కొడితే యుద్ధమే

### ఆదివాసి ప్రజా సంఘాల జేఎసి మండల అధ్యక్షుడు ఆదినారాయణ

**మంగపేట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** నూతన ఇసుక పాలసీతో గిరిజనుల సొసైటీలకు గండి కొడితే యుద్ధం తప్పదని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఎసి ) మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ హెచ్చరించారు. మంగపేట మండల కేంద్రంలోని జైపాల్ సింగ్ ముండా సెంటర్ వద్ద సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఎసి ) మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా సింగిల్ టెండర్ విధానాన్ని తీసుకొచ్చి షెడ్యూల్ ప్రాంతంలోని ఖనిజ సంపద, సహజ సంపదను ఇసుక అక్రమంగా తరలించాలని చూస్తే ఆదివాసులుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నామన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల చట్టాలు, 1/59, 1/70, పెసా చట్టం, గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా నూతన సాండ్ పాలసీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుందని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసులు, ఆదివాసి ప్రజాసంఘాలతో మరో యుద్ధం తప్పదని హెచ్చరించారు. ఆదివాసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, గిరిజనుల అభివృద్ధిని కోరితే గతంలో తెచ్చిన పాత ఇసుక పాలసీల లోడింగ్ రేటు నాలుగు వేల ఐదు వందల రూపాయలు, ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు ఐదు వందల రూపాయలు, డంపింగ్ ఒక ఎకరానికి ఎనభై వేల రూపాయలు కౌలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ టెండర్ విధానం ద్వారా ఆదివాసుల ఖనిజ సంపదను కోట్ల రూపాయలు దోసుకుందని గుర్తు చేస్తూ ఇసుక అమ్మకాలలో ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు ఆరు వందల యాభై రూపాయలకు అమ్మితే గిరిజనుల సొసైటీలకు కేవలం రెండు వందల ఇరవై రూపాయలు మాత్రమే ఇచ్చి మొత్తం డబ్బులు దోసుకుంటున్నదని, రైజింగ్ కాంట్రాక్టర్లు అని చెప్పి దోపిడి చేస్తున్నారని, నింద వేస్తూ కుట్రలు చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే అని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర ఇసుక మేటల పేరుతో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన పర్మిషన్ రద్దు చేస్తూ 1957 మైనింగ్ యాక్ట్ ప్రకారం గిరిజనేతరుల దరఖాస్తులు, ఫిర్యాదులు తీసుకోవడం నిషేధం ఉన్నప్పటికీ గిరిజనుల సొసైటీలకు పర్మిషన్ ఇవ్వకుండా పక్కన పెట్టి, గిరిజనేతర రైజింగ్ కాంట్రాక్టర్



ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు తక్షణమే గిరిజనుల సొసైటీలకు పర్మిషన్ ఇవ్వాలని, నూతన పాలసీతో గిరిజనుల ఇసుక సొసైటీలకు అన్యాయం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం తప్పదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, తోలేం నర్సింగరావు, కొమరం రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసపురం రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి10.(నినాదం న్యూస్):** రామంతాపూర్ శ్రీనివాసపురంలోని శ్రీ రమ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసి దేవాలయ కమిటీ (ధర్మకర్తలకు ) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ ఛైర్మన్ కంది ఆగి రెడ్డి, సభ్యులు నాగారం శ్రీనివాస్ చారి, సంపత్, యాకుబ్ రెడ్డి, చేవేళ్ల మల్లయ్య కురుమ, నాగరాజ్, శ్రీవాణి, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆంజనేయులు, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్ ,విజయ్ కుమార్,పేట మురళి ముదిరాజ్,మార్తం ఉపేందర్ రెడ్డి,



వల్లపు శ్రీకాంత్ యాదవ్, బాబు, సాగ శ్రీధర్, సతీష్ గౌడ్. ధర్మేంద్ర నాయక్, రాఘవేందర్, వాసు నాయక్, బిళ్ళకంటి యాదయ్య, మల్లేష్, రఘు, ప్రకేష్ , కిషోర్, భాను, నాగచారీ,భాస్కర్, చోట, పాషా,సంజీవ్, చైతన్య,శివ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైరా లో లక్ష్మి మోటార్స్ షోరూం ప్రారంభం

**వైరా ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** వైరా మెయిన్ రోడ్డు లో యూనియన్ బ్యాంక్ డి సి సి బి ప్రక్కన లక్ష్మి మోటార్స్ ఈ వి షోరూం ను లక్ష్మి మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజనీకాంత్ సోమవారం ఉదయం ప్రారంభించారు.ఎలక్ట్రికల్ స్కూటీ ల ను అన్ని వర్గాల ప్రజల కు అందుబాటు ధరల్లో విక్రయాలు చేయాలన్న లక్ష్యంతో కంపెనీ వైరా పట్టణం లో నూతన బ్రాంచీని ప్రారంభించినట్లు రజనీకాంత్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు డాక్టర్ కాపా మురళీ కృష్ణ సీనియర్ జర్నలిస్టు మేడా సూర్య ప్రసాద్ ఏదునూరి శ్రీనివాసరావు ఆదూరి ప్రేమ్ కుమార్ అక్కిశెట్టి రవితేజ మిట్టపల్లి రాఘవరావు.తదితరులు పాల్గొన్నారు.